
10-04-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 200 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




నేడు SHINE U AXIS CHIT FUND(Pvt Ltd)లో చేరండి
అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి
NO AUCTION -only commitment Chits
we give Pvt chits 5 Lakhs chits/ 10 Lakhs chits/ 25 Lakhs Chit/ 50 Lakhs Chits (cheque and promissory note) Govt Employees/ Pvt employees/ Business people's own house in Hyderabad
చిట్స్ పేమెంట్ బిజినెస్ వారు రోజువారీ చెల్లింపు చేసే అవకాశం ఉంది
Chits Payment Business people's possibility to make daily payment
హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉన్నా కంపెనీ వారికి/ వ్యాపారస్తులకు/ ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వారికి ష్యూరిటీ లేకుండా (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షల చిట్స్/ 10 లక్షల చిట్స్/ 25 లక్షల చిట్స్/ 50 లక్షల చిట్స్ ఇవ్వబడును
9848962799

# గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలి



- బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు
- 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ పోయినయ్..
- ఏఐసీసీ పెద్దల సమక్షంలో రెచ్చిపోయిన సీఎం రేవంత్


**జయభేరి, అహ్మదాబాద్ :**

అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ల గడ్డపైన, సబర్మతీ నది ఒడ్డున రెండు రోజులుగా మనం మేధో మదన (చింతన్ బైఠక్) సదస్సు జరుపుకుంటున్నాం. అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యామని అన్నారు. గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నాం. గాడ్సే ఆలోచన విధానాన్ని దేశంలో వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. మోదీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారు.. వాటికి వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోదీ మణిపూర్లో మంటలు రాజేశారు.. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారు.

మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు.. రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం. కుల గణనపై రాహుల్ గాంధీ లోక్సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు లోక్సభలో మోదీ మైక్ ఇవ్వ లేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది.. ఈ లెక్కన

...మిగతాది 2 లో




ప్రమాదంలో ఆరోగ్యం

2 లో

# కేసీఆర్ ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష

- కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు.
- ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది.
- ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు.
- ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట.
- రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా.
- అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్ యు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి.
- హెచ్ సీయు అడవుల్లోనూ నరికి మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి.
- రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది.



**జయభేరి, సంగారెడ్డి :**

గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు.ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గారు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పటాన్చెరువు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఈరోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ గారి వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయింది. రేవంత్ రెడ్డివి

...మిగతాది 2 లో



# పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి

- రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**జయభేరి, అమరావతి, ఏప్రిల్ 9 :**

రాష్ట్రంలో సంక్షేమంఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్లైన్లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో

...మిగతాది 2 లో



నిద్రమాత్రలకు బదులుగా ఆ పండ్లు..?

5 లో



# చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్

**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 9:**

తెలంగాణలో మిస్ వరల్డ్ సంబరం అంబరాన్నంటేలా జరగబోతోంది. మే నెల 7వతేదీ నుంచి 31వరకు మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించిన వివిధ ఈవెంట్లు తెలంగాణలో జరుగుతాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మిత సభర్వాల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా.. వెల్కమ్ డిన్నర్ కి సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. చౌమహల్లా ప్యాలెస్ లో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు.హైదరాబాద్ లో జరగబోతున్న మిస్ వరల్డ్ పోటీలకు 120 దేశాలకు చెందిన మోడల్స్ హాజరవుతారు. వీరంతా మే నెల

...మిగతాది 2 లో



# నేను లేనప్పుడు ఇల్లు ధ్వంసం చేసారు

- మంచు మనోజ్

**జయభేరి, రంగారెడ్డి:**

ఏప్రిల్ 1న పాప పుట్టినరోజు కోసం జైపూర్ వెళ్ళాను.. అదేరోజు నా ఇంట్లో విధ్వంసం చేశారు. ఈ గొడవలను కావాలనే ఫ్యామిలీ గొడవగా మార్చి పిచ్చోల్లను చేస్తున్నారని నటుడు మంచి మనోజ్ అన్నారు. మాది ఆస్తి గొడవ కాదు. స్టూడెంట్ విషయాల్లో స్టార్ట్ అయిన గొడవ ఇది. తన ఇంట్లో జరిగిన బీభత్సంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే మీరు ఇక్కడ ఉండడం లేదు కదా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు.. ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్లు అయినా ఒక్క ఛార్జ్ షిట్ ఫైల్ చేయలేదు పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్. అన్ని ఆధారాలు ఉన్నా కూడా చార్జ్ షీట్ ఫైల్ చేయలేదని అన్నారు. నేను ఊర్లో ఉన్నప్పుడు నన్ను ఏమీ చేయడం చేతగాక ఊరు దాటిన వెంటనే విష్ణు ప్లానింగ్ తో ఇల్లు ధ్వంసం చేశాడు. రాచకొండ

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## గాడ్సే వారసుల ఆలోచన ధోరణి..

20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి...ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు. దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా. తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం... గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా.. మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉందని అన్నారు. గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30 ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు.. .కానీ బ్రిటిష్వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు. బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు... బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

**2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ పోయినయ్..**

ప్రధాని నరేంద్ర మోదీ నిరుద్యోగ యువత కోసం ఏటా 2 కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పి మాట తప్పడాని సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. గుజరాత్, అహ్మదాబాద్ వేదికగా కొనసాగుతున్న ఏఐసీసీ సమావేశాల్లో సీఎం మాట్లాడారు. 'మహాత్మగాంధీ, వల్లబాయి పటేల్ పుట్టిన గడ్డపై ఏఐసీసీ సమావేశాలు నిర్వహించుకుంటున్నాం. గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మనం చూస్తుంటే..గాడ్సే ఆలోచనను మోదీ ఎత్తుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సక్సెస్ ఫుల్ గా కులగణన చేశాం. రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. గాంధేయ వాదులు రాహుల్ గాంధీకి అండగా నిలవాలి. తెలంగాణలో బీజేపీకి స్థానమే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 10 ఏళ్ల ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 20 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా..? అని సీఎం నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను ఇంతవరకు అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.ప్రధాని నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. 'దేశాన్ని విభజించాలని మోదీ చూస్తున్నారు. భారతదేశం అంతటా కులగణన చేపట్టాలి. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కి ఇచ్చిన హామీని నెరవేర్చాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి చూపించాం. గాడ్సే సిద్ధాంతాన్ని మోదీ ప్రోత్సహిస్తున్నారు. గాంధీ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ నేతలు పనిచేస్తున్నారు. బ్రిటిష్ వాళ్లను తరిమికొట్టినట్టే బీజేపీని కూడా ఓడించాలి. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వం' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్ లో నిర్వహించిన ఈ ఏఐసీసీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులు ఉన్నారు.

## పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్..

ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

202324 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 202425కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 202324 కంటే 202425లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు.

## చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్

6, 7 తేదీల్లో హైదరాబాద్ కి చేరుకుంటారు. ప్రారంభ కార్యక్రమంగా మే 7న చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, అనంతరం చౌమహల్లా ప్యాలెస్ వద్ద వెల్కమ్ డిన్నర్ ఏర్పాటు చేస్తున్నారు. 120 మంది మోడల్స్ తో పాటు ఆయా దేశాలకు చెందిన 400 మంది ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రంలో పాల్గొంటారు. వెల్కమ్ డిన్నర్ కి సంబంధించి చౌమహల్లా ప్యాలెస్ లో ఏర్పాటు చేయాల్సిన కార్యక్రమాలపై తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మిత సభర్వాల్, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్యాలెస్ లో ఫోటోషూట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, ఖవ్వాలి మ్యూజిక్ షో ఇక్కడ నిర్వహించబోతున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల తర్వాత వెల్కమ్ డిన్నర్ ఉంటుంది. తెలంగాణ రుచులతోపాటు, నిజాం వంటకాలు, ఇతర భారతీయ రుచులు కూడా మెనూలో ఉంటాయి.ఇప్పటి వరకు భారత్ రెండు సార్లు మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. మొదటిసారి బెంగళూరులో, తర్వాత ముంబైలో పోటీలు జరిగాయి. మూడోసారి ఈ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వడం విశేషం. 72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. నెలరోజులపాటు భాగ్య నగరం సందడిగా మారుతుంది.లండన్ కి చెందిన మిస్ వరల్డ్ సంస్థ, తెలంగాణ పర్యాటక శాఖతో కలసి ఈ పోటీలు నిర్వహిస్తుంది. మొత్తం తెలంగాణలో 10వేదికలను గుర్తించగా 8 నుంచి 9 ఈవెంట్లు ఇక్కడ జరుగుతాయి. ప్రారంభ వేడుక, ముగింపు వేడుక హైదరాబాద్ నగరంలో జరుగుతాయి. మిగతా ఈవెంట్లు తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో జరిపేందుకు పర్యాటక శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. పర్యాటకంగా తెలంగాణకు ఈ ఈవెంట్ మరింత పేరు తెస్తుందని అంటున్నారు అధికారులు. మిస్ వరల్డ్ పోటీలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అతిథులకు స్వాగతం, వారి బస ఏర్పాట్లు, ఈవెంట్ల కోఆర్డినేషన్, విదేశీ ప్రతినిధుల సౌకర్యాలు.. అన్నిట్లో అప్రమత్తంగా ఉంటున్నారు. నెలరోజుల ముందునుంచే ఏర్పాట్లకోసం కసరత్తులు ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రం ఆతిథ్య రంగంలో మరింత ప్రాముఖ్యత సంతరించుకునే అవకాశం ఉండటంతో ప్రభుత్వం పోటీల నిర్వహణలో చొరవ తీసుకుంది. అటు అధికార యంత్రాంగం కూడా ఈ పోటీల నిర్వహణ కోసం టీమ్ లను ఏర్పాటు చేసింది. పర్యాటక శాఖతోపాటు జీహెచ్ఎంసీ అధికారులు, పోలీస్ యంత్రాంగం కూడా పోటీల నిర్వహణకోసం సమాయత్తమైంది.

# ప్రమాదంలో ఆరోగ్యం

**అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదిక రూపొందించింది. ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని పేర్కొంది. లక్షణాలు లేనప్పటికీ 26% మందికి హైబీపీ, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నారు.**



అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025 నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ఆధారంగా 'ఆరోగ్యాన్ని మీ ప్రాధాన్యతగా మలుచుకోండి' అనే స్పష్టమైన సందేశం ఇచ్చింది. అపోలో నివేదిక ప్రకారం చాలా మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించనప్పటికీ దీర్ఘకాలిక అనారోగ్య స్థితిని కలిగి ఉంటున్నారని పేర్కొంది. ఎలాంటి లక్షణాలు లేకున్నప్పటికీ 26 % మంది హైపర్టెన్షన్ కలిగి ఉంటే, 23% మంది మధుమేహం కలిగి ఉన్నారని గుర్తించింది.ఒకప్పుడు మద్యం తాగే వారికి మాత్రమే వచ్చే ఫ్యాటీ లివర్ ఇప్పుడు ఊబకాయం, మధుమేహం, రక్తపోటుతో ముడిపడిన ఆరోగ్య సమస్యగా మారింది. 257,199 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా... ఆశ్చర్యకరంగా 65% మందికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. కాగా వారిలో 85% మంది మద్యం సేవించని వారు కావడం గమనార్హం. సగానికి పైగా సాధారణ రక్త పరీక్షలు అంటే సంప్రదాయ రోగ నిర్ధారణ పరీక్షలు మాత్రమే సమగ్ర వ్యాధి నిర్ధారణకు సరిపోవు.హెచ్ఓఎన్ నివేదిక 2025 ప్రకారం మెనోపాజ్ తర్వాత మహిళలకు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. మెనోపాజ్ కు ముందు మధుమేహం 14% మందిలో కనిపిస్తే ఆ తరువాత కాలంలో 40%కి పెరుగుతున్నాయి. ఊబకాయం కేసులు 76% నుండి 86%కి పెరిగాయి. ఫ్యాటీ లివర్ ప్రాబల్యం 54% నుండి 70%కి పెరిగింది. ఈ మార్పులు మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై హార్మోన్ల మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. మెనోపాజ్ కు చేరుకుంటున్న మహిళలకు చురుకైన, వ్యక్తిగత ఆరోగ్య ప్రణాళిక పాటించాలని ఈ నివేదిక చెబుతోంది.విద్యార్థులలో ఊబకాయం వేగంగా పెరుగుతోంది. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఈ నివేదిక ప్రకారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో 8% మంది ఇప్పటికే అధిక బరువు లేదా ఊబకాయంతో ఉన్నారు. ఇది ప్రారంభ సూచిక మాత్రమే. కౌమారదశలో ఊబకాయ గణనీయంగా పెరుగుతుంది. ఈ సమస్య కళాశాల విద్యార్థులలో 28% కనిపిస్తోంది. జీవనశైలి, ఆహార మార్పుల ప్రభావాన్ని ఇది తెలియజేస్తుంది. అదనంగా, కళాశాల విద్యార్థులలో 19% మంది ప్రీహైపర్టెన్సివ్గా ఉన్నట్లు కనుగొన్నారు. గతంలో గుర్తించిన దానికంటే చాలా ముందుగానే నాన్కమ్యూనికబుల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి.అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్పర్సన్ డాక్టర్ ప్రీత రెడ్డి మాట్లాడుతూ, "హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 నివేదిక మనం పరిష్కరించాల్సిన కీలకమైన సమస్యలను, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, బాల్య ఊబకాయానికి సంబంధించిన సమస్యలను వెల్లడిస్తుంది. మెనోపాజ్ తర్వాత జీవక్రియ ప్రమాదాల పెరుగుదల మనకు సాధారణ ఆరోగ్య పరీక్షల కంటే మరింత ఎక్కువ అవసరమనే దానికి స్పష్టమైన సూచిక. మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. మహిళలకు వారి ఆరోగ్య ప్రయాణంలోని ప్రతి దశలోనూ మద్దతును అందిస్తున్నాము. పిల్లలలో పెరుగుతున్న ఊబకాయం, ప్రీహైపర్టెన్షన్ రేట్లను కూడా ఈ నివేదిక నొక్కి చెబుతుంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తుంది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు, త్వరగా చర్య తీసుకోవాల్సిన సంకేతాలు. ఒక మార్గదర్శక సంస్థగా, దేశవ్యాప్తంగా వ్యక్తుల జీవితాల్లో, సామాజిక పరంగా మార్పు తీసుకురావాలని అపోలో నిశ్చయించుకుంది" అని అన్నారు.రక్తపోటు నిశ్శబ్దమైనదే కానీ నిత్య ప్రమాదంగా మారుతోంది. 2024లో సుమారు 4,50,000 మంది వ్యక్తులను పరీక్షించగా, వారిలో 26% మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, ఎటువంటి లక్షణాలు లేకుండా ఉన్నారని అపోలో నివేదిక తేలింది. భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధుల భారానికి అధిక రక్తపోటు కీలక తోడ్పాటుదారునిగా నిలుస్తుంది. దీనికి సరైన చికిత్స అందడంలేదు. రక్తపోటుపై మరింత అవగాహన కల్పించాలని ఈ నివేదిక కోరుతుంది. బీపీ ఆరోగ్య సంరక్షణ ప్రక్రియలో ఒక సాధారణ భాగంగా చేయాలని పేర్కొంది.ఎలాంటి లక్షణాలు లేకుండా కరోనరీ కాల్షియం స్కోరింగ్ చేయించుకున్న వ్యక్తులలో 46% మందికి రక్త నాళాలలో కాల్షియం పేరుకుపోవటం కనిపించింది, అది అథెరోస్క్లెరోసిస్ తొలి సంకేతం. వీరిలో 25% మందికి అబ్స్ట్రక్టివ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉంది. ఆందోళనకరమైన అంశమేమిటంటే, రక్త నాళాలలో కాల్షియం అధికంగా ఉన్నవారిలో 2.5% మంది 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించడానికి కాల్షియం స్కోరింగ్, సీటీ యాంజియోగ్రఫీ వంటి అధునాతన ఇమేజింగ్ పద్ధతుల ప్రాముఖ్యతను ఈ గణాంకాలు మరింతగా వెల్లడిస్తున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరికి గుండె సమస్యలు ఉన్నట్లు గుర్తించింది.భారతదేశ ప్రజారోగ్యంలో మానసిక ఆరోగ్యం చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉంది. కానీ తాజా డేటా దీనిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. PHQ9 స్కేల్ ఉపయోగించి డిప్రెషన్ కోసం పరీక్షించిన 47,424 మంది వ్యక్తులలో, 7% మంది మహిళలు, 5% మంది పురుషులు క్లినికల్ గా డిప్రెషన్ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ భారం మధ్య వయస్కులలో (40-55) గరిష్టస్థాయిలో కనిపించింది. ఈ గణాంకాలు పెరుగుతున్న సమస్యను మాత్రమే కాకుండా, ముందస్తు జోక్యానికి ఆటంకం కలిగించే లోతైన సామాజిక అపోహలను కూడా వెల్లడిస్తున్నాయి. సాధారణ ఆరోగ్య పరీక్షలలో సమగ్ర మానసిక ఆరోగ్య అంచనాలు, డిజిటల్ మానసిక ఆరోగ్య వేదికల విస్తృత ఉపయోగం, సానుకూల, సకాలంలో సంరక్షణను అందించడానికి సామాజిక స్థాయి అవగాహన కోసం అపోలో హాస్పిటల్స్ ప్రచారం చేస్తోంది. అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా విస్మరించరాని నిద్రలేమి ది హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 నివేదిక ఆశ్చర్యకరమైన ధోరణిని వెల్లడిస్తుంది. ప్రతి నలుగురు భారతీయులలో ఒకరు అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (OSA) ప్రమాదానికి అధిక చేరువలో ఉన్నారు. ఇది ఊబకాయం, హృదయ సంబంధ వ్యాధులు, పగటిపూట అలసటతో దగ్గరి సంబంధం ఉన్న సమస్య. దాదాపు 53,000 మంది వ్యక్తులపై నిర్వహించిన పరీక్షల ఆధారంగా, 33% మంది పురుషులు, 10% మంది స్త్రీలను అధిక ప్రమాద స్థాయికి దగ్గరగా ఉన్న వ్యక్తులుగా గుర్తించారు. వయస్సుతో పాటు ప్రమాద స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇది 55 ఏళ్లు పైబడిన 68% మంది పురుషులు, 22% మంది స్త్రీలను ప్రభావితం చేస్తుంది. అధిక ప్రాబల్యం ఉన్నప్పటికీ, OSA నిర్ధారణ తక్కువగానే ఉంది. తరచుగా సాధారణ అలసట లేదా ఒత్తిడిగా తప్పుగా భావిస్తున్నారు. జీవక్రియ పరీక్షలలో సాధారణ నిద్ర ప్రమాద అంచనాలు, OSA లక్షణాల గురించి విస్తృత స్థాయిలో ప్రజా అవగాహన, నివారణ సంరక్షణకు అత్యంత కీలకంగా నిద్రను గుర్తిస్తూ ఆఫీస్ వెల్నెస్ కార్యక్రమాలకు అపోలో పిలుపునిస్తోంది.2024లో గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణకు సగటు వయస్సు 49 సంవత్సరాలు, రొమ్ము క్యాన్సర్కు 57 సంవత్సరాలు, ఊపిరితిత్తుల క్యాన్సర్ 61 సంవత్సరాలుగా ఉంది. పట్టణ, గ్రామీణ జనాభాలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, అవగాహన మెరుగుపరచడం కోసం వయస్సు పరిమితిని తగ్గించాలని నివేదిక సూచించింది.భారతదేశ ఆరోగ్య సంరక్షణ విధానంలో చికిత్స నుంచి నివారణకు, లక్షణాల నుంచి డేటా ఆధారిత వరకూ ఒక నమూనా మార్పు కోసం ప్రచారం చేయటం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రోహెల్త్ ప్రోగ్రామ్ అధునాతన రోగ నిర్ధారణలు, నిపుణులైన వైద్యుల ద్వారా వెల్నెస్కు మార్గనిర్దేశనం, ఏఐ ఆధారిత ప్రిడిక్టివ్ రిస్క్ స్కోర్లు, వ్యక్తిగత ఆరోగ్య ప్రోత్సాహకాలు, ముందస్తు జోక్యాలను మిళితం చేయటం ద్వారా దాని ప్రభావాన్ని నిరూపించింది. ఈ కార్యక్రమం కీలకమైన ఆరోగ్య కొలమానాలను వాస్తవ సమయంలో ఒడిసి పడుతుంది. ప్రతి వ్యక్తికి అనుగుణంగా కార్యాచరణ సిఫార్సులను అందిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా 59% మధుమేహ వ్యాధిగ్రస్తులుస్థాయిలను తగ్గించుకోగలిగారని, 51% అధిక రక్తపోటు ఉన్నవారు తమ రక్తపోటును తగ్గించుకున్నారని తెలిపింది. అధిక బరువు ఉన్నవారిలో 47% మంది బరువు తగ్గించుకోగలిగారని పేర్కొంది.ఆరోగ్య ప్రమాదాలను ముందుగానే గుర్తించటం, వ్యక్తిగత ఆరోగ్య శ్రద్ధ, సంక్లిష్ట చికిత్స అవసరమయ్యే ముందు వ్యాధుల పురోగతిని తగ్గించడం ఈ కార్యక్రమం లక్ష్యం. మొత్తంమీద, హెచ్ఓఎన్ 2025 ఫలితాలు ప్రజారోగ్య విధానం, ఆరోగ్య బీమా కవరేజ్, నివారణ ఆరోగ్య సంరక్షణను పొందడానికి అవసరమైన కీలక అంశాలను అందిస్తున్నాయి. ముందస్తు ప్రమాద గుర్తింపు, జీవనశైలి మార్పు, రోగ నిర్ధారణలకు సమానమైన అవకాశాలలోనే ముందుకు సాగే మార్గం ఉంది.

## రేవంత్ రెడ్డిది చావు భాష

మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా.? నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారు. జీవో 58,59 కింద ఇదే పటాన్చెరువు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చినాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు కేసీఆర్ 10,000 ఇస్తుండు నేనొస్తే 15,000 ఇస్తానన్నాడు. కొండ నాలుకకు మందు ఇస్తే ఉన్న నాలుక పోయినట్టు అయింది. 15,000 కాదు కదా కేసీఆర్ ఇచ్చిన 10,000కి కూడా ఇప్పుడు దిక్కులేదు. వానకాలం రైతుబంధు యాసంగి రైతుబంధు 40 పైసలు మందమేసి 60 పైసలు ఎగ్గొట్టిండు. వానకాలం రైతుబంధు 9,000 కోట్లు యాసంగి రైతుబంధు 5,000 కోట్లు. రెండు కలిపితే 14వేల కోట్లను రైతుబంధు కింద రేవంత్ రెడ్డి ఎగ్గొట్టిండు. రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది 31 వేల కోట్లు, ఇచ్చింది 15, 16 వేల కోట్లు కూడా లేదు. వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండు. 50% రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కెసిఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు. కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు.

రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ గారు ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5% మాత్రమే వృద్ధిరేటు సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం. కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు.

నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు. కేసీఆర్ ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది.

రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్లో బిల్లు ఆమోదింప చేస్తా అని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్మెంట్ ఇచ్చాడు. హెచ్ యు విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా. హెచ్ యు విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారు అని విడుదల చేసినట్టే కదా. అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్ యు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి.

రేవంత్ రెడ్డి పాలన సగం సగం ఆగమాగం. ఏది చూసినా సగం సగం అంతా ఆగమాగం. మూసీ మూసీ అన్నాడు మూడు నెల్లూరుకెడు ఎల్లేలు కల పడ్డడు. హైడ్రా హైడ్రా అని ఆర్నెల్లు ఉరికిండు వెల్లకిలబడ్డాడు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదు. రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కాంపౌండ్ లో గిరాకి లేదు, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు ఆదాయం లేదు. కెసిఆర్ పాలనలో రియల్ ఎస్టేట్ పెరుగుడే పెరుగుడు రేవంత్ రెడ్డి పాలనలో దిగుడే దిగుడు. ఏమనంటే ఆర్ఆర్ టాక్స్. మెట్రో రైల్ వద్దన్నాడు, ఫార్మాసిటీ వద్దన్నాడు. ఎటువంటి తెలంగాణను రేవంత్ రెడ్డి ఎట్లా చేస్తున్నాడు. పటాన్చెరు ఇండస్ట్రియల్ ఏరియాలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే వచ్చేది. కేసీఆర్ వచ్చాక పవర్ హాలిడేలు ఎత్తేసి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చాడు. దేశానికి నెంబర్ వన్ గా తెలంగాణ తీర్చిదిద్దింది కేసీఆర్. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు తెలంగాణ నుండి బియ్యాన్ని మాకు అమ్మండి అని అడిగేవారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను తీర్చిదిద్దారు కేసీఆర్. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. తగిన గుర్తింపు, గౌరవం లభించే విధంగా ఆ బాధ్యత నేను తీసుకుంటాను. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది. ఏప్రిల్ 27 వరంగల్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, పటాన్చెరువు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు కదిలి రావాలని కోరుతున్నాను.

## నేను లేనప్పుడు ఇల్లు ధ్వంసం

కమిషనర్ బైండోవర్ ను కూడా మంచు విష్ణు క్రాస్ చేశారు. మనోజ్ తప్పు అని చెప్పడానికి విష్ణు దగ్గర ఒక్క ఆధారం చూపండి. నా ఇల్లు ధ్వంసం చేశారు, నా కార్లు రోడ్డు మీదకు తీసుకుని వచ్చి వదిలారు. ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయడం లేదు. కన్నప్ప పోటీగా భైరవ సినిమా రిలీజ్ చేస్తున్న అని నాపై కోపం. కూర్చుని మాట్లాడతాం అని అడుగుతున్న.. విష్ణు ముందుకు రావడం లేదు. హైకోర్టు నుండి జల్పల్లి నివాసంలో ఉండటానికి నాకు ఆదేశాలు ఉన్నాయి. కోర్టును తప్పుదోవ పట్టించి కింది కోర్టులో తప్పుడు ఉత్తర్వులు తీసుకుని వచ్చారు. తిరిగి నేను కోర్టును ఆశ్రయించడంతో కిందికోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసింది . జలపల్లి ఇంట్లోకి వెళ్లడానికి నాకు అన్ని అనుమతులు ఉన్న పోలీసులు నన్ను వెళ్ళనివ్వడం లేదు. నా కుటుంబం నుండి ఒక రూపాయి తీసుకోలేదు. విష్ణు కెరియర్ కోసం అమ్మాయి గెటప్ వేసాను. నా ఇంట్లో పెట్స్ ఉన్నాయి కాళ్ళు పట్టుకుంటా అన్న కూడా పోలీసుల కనికరించలేదు. సీఎం డిప్యూటీ సీఎంలను అడుగుతున్నా నాకు న్యాయం చేయమని . పహాడీ షరీఫ్ పోలీసులు నన్ను ఇంట్లోకి ఎందుకు అనుమతించడం లేదో రాతపూర్వకంగా ఇస్తే కోర్టుకు చెప్పుకుంటా. నా జుట్టు విష్ణు చేతికి వెళ్ళాలి అన్నది అతని లక్ష్యం. క్యాంపస్ లో జరుగుతున్న అక్రమాలు విష్ణు దొంగతనాల గురించి ప్రశ్నించినందుకు నాపై కోపం. నేను కర్మ సిద్ధాంతం నమ్ముతాను.. నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్ళు కర్మ అనుభవిస్తారని అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

- మహేందర్ రెడ్డి, హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై పాదయాత్ర




**జయభేరి, హసన్ పర్తి, ఏప్రిల్ 09:**

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర బుధవారం సుదనపల్లి, నాగారం, సీతానగరం లలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఇన్చార్జ్ బంక సరళ, మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. రాజ్యాంగం రాజ్యాంగం అంటే ఏమి రాదు. రామ్.. రామ్ అంటే పుణ్యం అయినా వస్తుందని రాజ్యాంగాన్ని హేళన చేసిన అమిత్ షా రాజ్యాంగాన్ని అనగ తొక్కాలని చూస్తున్నారు. భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. దేశవ్యాప్తంగా ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, లక్ష్మారెడ్డి జోరుక పూల, రామంచ దయాకర్, బిగుల్ల సురేష్, వీర సుధాకర్, పల్లె దయాకర్, శ్రీనివాస్ రెడ్డి, మంద రాజు, డీలర్ రాజు, గౌరురాజి రెడ్డి, కూకట్ల రమేష్, దవ రవి, బండ చంటి రెడ్డి, నక్క రవి, అన్వర్, బండారి మొగిలి, సందరాజుసంతోష్, నందిపాక భాస్కర్, ఎర్ర ప్రకాష్ మదన్ గౌడ్, శ్రీరామ్, రామంచ ఐలయ్య, తిరుపతి రెడ్డి, కేతప్పాక రాజు,అరుణ, బొక్క చిరంజీవి, గట్ల సాంబయ్య, దుర్గయ్య, స్వాతి, భవాని, ఆళ్ల దేవేందర్, నరేష్, యుగంధర్, కన్నెబోయిన కుమార్, బండారి స్వర్ణ, మేకల రాజయ్య, కుమార్, దేవేందర్, మల్లన్న, భాస్కర్,శంకర్, శ్రీకాంత్ . గొర్రె కిరణ్, కుల పుల్ల రవి. సురేందర్ రెడ్డి. నితిన్ రెడ్డి, అనిల్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయం

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 33కేవీ గుండ్లపోచపల్లి ఫీడర్ 1, 2, 33కేవీ కొంపల్లి, 11కేవీ సాయిగీత, కండ్లకోయ ఫీడర్ల పరిధిలోని గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు ఏఈ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సరఫరాలో అంతరాయం విధిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## వడ దెబ్బతో వ్యవసాయ కూలీ మృతి



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 09:**

పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురం నకు చెందిన కుసుంబ మోతేరావు రోజువారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారి లాగే ఏప్రిల్ 8న కూలి పనికి వెళ్తూ వడదెబ్బ తాకడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబసభ్యులకలు శోకసముద్రంలో మునిగిపోయారు. మోతే రావుకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## లోకేష్ దంపతులకు వెలగపూడివాసులు పట్టు వస్త్రాలు

**జయభేరి, అమరావతి:**

రాజధాని అమరావతిలోని వెలగపూడిలో నూతన గృహానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు భూమి పూజ చేసిన సందర్భగా మంత్రి లోకేష్, బ్రహ్మణి దంపతులకు వెలగపూడి గ్రామస్తులు పట్టువస్త్రాలు సమర్పించారు. రాజధాని మహిళా రైతులు రాత్రంతా శంకుస్థాపన ప్రాంతంలో రంగవల్లులతో తీర్చిదిద్దారు. చంద్రబాబు కుటుంబ సభ్యులకు స్వాగతం తెలిపే రంగవల్లులను మహిళా రైతులు వేశారు. భూమి పూజ జరిగే ప్రాంతంలో శంఖు, చక్రాలను చిరునామాలను రంగవల్లులతో అర్ధరాత్రి 12 గంటల వరకు ఉండి తీర్చిదిద్దారు.

## హక్కుల సాధన కోసం బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలి

- బీసీల తెగింపు, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే ఎంత మాత్రం సహించేది లేదు
- అసెంబ్లీ ఆవరణలో.. జ్యోతి బాపూలే విగ్రహ ఏర్పాటుకు ఈనెల 11 లోపు సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి
- కవిత నేతృత్వంలో.. చారిత్రాత్మక ఉద్యమాలు చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను గద్దె దించుదాం
- కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంటులో ఆమోదింప చేయాలి



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 09 :**

జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమై హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరివి కృష్ణ స్వామిల స్ఫూర్తితో ఉద్యమించి కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు పార్లమెంటులో 42 శాతం బిల్లు ఆమోదింప చేసే వరకు తెలంగాణ తెగింపును ప్రదర్శిస్తామని తెలిపారు. ముఖ్యంగా ఈనెల 11వ తేదీలోపు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జ్యోతిబాపూలే విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వెనుకబడిన వర్గాలు ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో ఉద్యమించి హక్కుల సాధనలో చారిత్రాత్మక నిర్ణయాలను సొంతం చేసుకుందామని చెప్పారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి అనగారిన, వెనుకబడిన వర్గాల కోసం పుస్తకాన్ని రచించి కెసిఆర్ ఎన్నో కలలు కనగా, వాటిని నిజం చేసుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. 2017లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసిన కెసిఆర్ చిత్తశుద్ధిని బీసీలు మర్చిపోవద్దని హితవు పలికారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన యువత కడుపులు ఎండి సమైక్యవాదుల కుట్రలకు మండి తెలంగాణ ఉద్యమాలకు ఊపిరి పోసినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని భావించగా, మళ్లీ అన్యాయం, అణచివేత జరుగుతుండడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎంత మాత్రం సహించబోమని హెచ్చరించారు. పాలకులు బీసీలను మభ్యపెట్టడం కాకుండా ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో జరుగుతున్న ఉద్యమాలకు ఊపిరి పోసి హక్కులను కాపాడుకుంటామని వివరించారు.

## ఇస్లావత్ రవికి డాక్టరేట్

- అభినందనలు తెలియజేసిన మాజీ సర్పంచ్ ఇస్లావత్ చంద్రి లక్ష్మణ్ నాయక్ మరిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం స్వగ్రామం దుబ్బతండా నుండి PHD వరకు మెరిసిన గిరిజన ఆణిముత్యం. పేద కుటుంబంలో పుట్టి ఉన్నత లక్ష్యాలతో పట్టుదలతో ఉన్నత చదువులను సాధించిన ఇస్లావత్ రవి వ్యవసాయ కుటుంబం నుండి పరిశోధన వైపు అడుగులు తండా నుండి మెరిసిన పేద గిరిజన ముద్దుబిడ్డ తన బిడ్డ ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం డాక్టరేట్ రావడంతో గ్రామంలో పలువురు అభినందనలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవరకొండ మండలం దుబ్బ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రవి తండ్రి ఇస్లావత్ సత్రామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఎం ఉపేందర్ కుమార్ పర్యవేక్షణలో A hybrid tuning framework for identification of malware in android applicatims అనే అంశం పైన పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్లోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరమునకు విశేష స్పందన




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనంలో మహాలక్ష్మి కంటి వైద్యాశాల వనస్తలిపురం హైదరాబాద్ వారు ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించినారు. ఈ సందర్భంగా శిబిరం ఇంచార్జి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ మాటడుతూ.. 35 మంది పెన్షనర్స్ పరీక్షలు నిర్వహించుకున్నారని, నలుగురికి ఆపరేషన్ అవసరం కాగా వారిని వైద్యాసిబ్బంది వారి వాహనములో హైదరాబాద్ తీసుకుని వెల్లి పరీక్షలు నిర్వహించి, వసతి, భోజనం కల్పించి ఆపరేషన్ చేసి తిరిగి దేవరకొండకు పంపిస్తారు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, ముసిని వీరయ్య, గుమ్మడవల్లి కోటయ్య, అప్పం వీరయ్య, అలంపల్లి శ్రీనివాసులు వారి శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.




## పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ

- పీర్జాదిగూడ-కచవని సింగారం రోడ్డుపై అభివృద్ధి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నుండి కచవని సింగారం వరకు నిర్మాణంలో ఉన్న ప్రధాన రహదారి పై జరుగుతున్న అభివృద్ధి పనులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశమై, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తవడమే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే మార్గమని రవి పేర్కొన్నారు. అంతేకాక, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలనీ, పనుల తీరుపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలనీ సూచించారు.

## కూనరెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన వట్టేపు అంజయ్య పదిరోజుల క్రితం AMRP ప్రధాన కాల్వ లో ప్రమాదవాషత్తు పడి మృతి చెందడం జరిగింది వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న యువ నాయకుడు కూనరెడ్డి రాజశేఖర్ రెడ్డి వారి కుటుంబానికి 5000వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అదేవిదంగా అంజయ్య కుమారుని పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తానని పూర్తి ఖర్చులు తానే బరిస్తానని హామీ ఇచ్చారు. ఇంతటి మహా పుణ్య కార్యానికి సహకరిస్తున్న కొండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించి శాలువాతో సన్మానించినారు.

## తుక్కు దుకాణంలో వ్యర్థ రసయనాలు పిల్చి కార్మికుడు మృతి

- ఈ ఘటనపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కఠినంగా వ్యవహరించాలి గని శెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్లో తుక్కు దుకాణంలో ఫార్మా పరిశ్రమలకు చెందిన వ్యర్థ రసాయనిక డ్రమ్ములను క్లీన్ చేస్తున్న సందర్భంలో తీవ్ర అస్వస్థతకు గురై బుచ్చయ్యపేట మండలం నీలకంఠాపురం గ్రామానికి చెందిన పడాల అర్నుద్ 24 బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. దీనిపై సమగ్ర విచారణ చేసి ఫార్మా డ్రమ్ములను తుక్కు దుకాణానికి సరఫరా చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు సంఘటనా స్థలాన్ని బుధవారం గని శెట్టి పరిశీలించారు. యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి సరఫరా చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబానికి ఏ ఫార్మా యాజమాన్యం అయితే తుక్కు దుకాణానికి డ్రమ్ములు సరఫరా చేసిందో ఆ యాజమాన్యం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఇలాంటి వ్యవహారాల పై కఠినంగా వ్యవహరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## వీర హనుమాన్ శోభయాత్రను పురస్కరించుకొని సన్నద్ధ సమావేశం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయ కళ్యాణ మండపంలో అన్ని దేవాలయ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులు, అన్ని కుల సంఘాల అధ్యక్షా కార్యదర్శి కోశాధికారుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ విశ్వహిందూ పరిషత్& బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత కో కన్వీనర్ కన్నెబోయిన వెంకట్ విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మ ధర్మ ప్రసాద ప్రముఖ్ కోటగిరి సంతోష్ విచ్చేసి 12 వ తారీకు జరగబోయే హనుమాన్ జైత్రయాత్ర గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుంటోజు రామకృష్ణ. దేవరకొండ నగర సంఘ చాలఖ్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు, తాడిశెట్టి సుదర్శన్, నక్క వెంకటేశ్వర్లు, వసుకుల సుధాకర్, చండీశ్వర్, గుండాల అంజయ్య, ముంత రామకృష్ణ, బద్దెల బాల లింగయ్య, నీలా సంజీవ కుమార్, ఉప్పల శ్రీనివాసులు (చంటి) నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలనుండి వివిధ క్షేత్ర బాధ్యతాయుత కార్యకర్తలు, ఆంజనేయ స్వామి గురు స్వాములు, పట్టణ విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# అద్భుత విజయానికి SDM ప్రశంసలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ బ్రాంచ్ 20242025 సంవత్సరంలో దేవరకొండ బ్రాంచ్ డివిజన్ లోనే ఆరు పిల్లర్లను పూర్తి చేసి అద్భుతమైన విజయాన్ని సాధించిందని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ పేర్కొన్నారు. దేవరకొండ బ్రాంచ్ ని ఆకస్మికంగా సందర్శించి ఆరు పిల్లర్స్ పూర్తి చేసిన సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎస్.రాముచౌహాన్, ఏబీఎన్ శ్రీ డి.మునినాయక్ నీ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్డిఎం మాట్లాడుతూ దేవరకొండ బ్రాంచ్ డివిజన్లోని అన్ని బ్రాంచీలకు ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశంతో నే తొలుత దేవరకొండ బ్రాంచ్ ని సందర్శించామని, దేవరకొండ బ్రాంచ్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2025, 26) అన్ని పిల్లర్లు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఆరు పిల్లర్లు పూర్తి చేయడంలో కీలక భూమిక పోషించిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎస్.రాము చౌహాన్ ప్రేరణను ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా ఈ విజయంలో కీలక భూమిక పోషించిన ప్రతి ఒక్కరిని ఎస్డిఎం పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. అనంతరం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ యస్.రాముచౌహన్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే స్ఫూర్తితో ఏడు పిల్లలను పూర్తి చేసి ఆలిండియాలోనే దేవరకొండ బ్రాంచ్ ను నెంబర్ వన్ ఉండే విధంగా కృషి చేస్తామని, అందుకు ఎస్డిఎం మనకు అందించిన స్ఫూర్తి ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా విచ్చేసిన ఎస్డిఎంను, మార్కెటింగ్ మేనేజర్, సేల్స్ బృందాన్ని దేవరకొండ బ్రాంచ్ తరపున అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయంలో సహకారం అందించిన డెవలప్మెంట్ ఆఫీసర్లు, క్లాస్ 1 ఆఫీసర్స్, క్లియా ఏజెంట్లు, డైరెక్ట్ ఏజెంట్లు, ఏజెంట్ మిత్రులు, స్టాఫ్ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఈ ఏడాది ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మన దేవరకొండ బ్రాంచి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని ఈ సందర్భంగా SBM పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదీన దేవరకొండ బ్రాంచ్ యందు పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎస్ రాము చౌహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క ఏజెంట్ మిత్రుడు తప్పకుండా కనీసం ఒక పాలసీతో నైనా వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయబడునని తెలిపారు.



## ప్రధాని ఫోటోను అందజేసిన బీజేపీ నాయకులు

జయభేరి, ములుగు, ఏప్రిల్ 09 :

భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క చిత్రపటన్ని ములుగు గ్రామపంచాయతీ సెక్రెటరీ శోభ కు అందజేశారు.అలాగే రేషన్ షాపులో మోడీ చిత్రపటం ఇచ్చి గరిబ్ కళ్‌యాణ్ యోజన పథకం ద్వారా రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్‌తున్‌నటు వంటి సన్‌న బియ్యం పథకం గురించి లబ్‌ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు బట్టు ఎలేందర్, కొండు నర్సింలు ముదిరాజ్. కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చేపర్తి వీరేశం,బూత్ అధ్యక్షులు గంగల బోయిన శ్రీకాంత్ ముదిరాజ్, గుర్రాల నర్సింలు,చర్లపల్లి గోపాలకృష్ణ యాదవ్ ,బిజెపి సీనియర్ నాయకులు గుర్రాల కరుణాకర్ ముదిరాజ్. కడపల రవీందర్ రెడ్డి, కురుమ రాజాలు యాదవ్ గంగల బోయిన మణికంఠ ముదిరాజ్. తిగుళ్ల స్వామి ముదిరాజ్. ఉప్పరి అరవింద్ ముదిరాజ్. కాశమైన శ్రీనివాస్ ముదిరాజ్, కోత్తూరు తిరుపతి ముదిరాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వడ్ల కొనుగోలు రైతులు వినియోగించుకోవాలి

- వడ్ల కొనుగోలు కేంద్రాని ప్రారంభిస్తున్న పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి



జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 09 :

ఇటిక్యాల గ్రామంలో రైతు వేదిక వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా పిఏసిఎస్ డైరెక్టర్ ఎడపల్లి వెంకటయ్య ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రము లో వడ్లు అమ్మాలని మధ్యలో రైస్ మిల్లర్లకు దళారులకు అమ్మి నష్టపోకూడదని తరుగు కాంట కటింగ్ లేకుండా ప్రభుత్వ మద్దతు ధర చెల్లించడం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే జరుగుతుందని తెలిపాడు ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ మల్లం జానకి రాములు మాజీ ఉపసర్పంచ్ మెట్టు స్వామి aeo సమంత అమాలి నాయకులు రాములు మోటం శ్రీనివాస్ తుమ్మ శ్రీనివాస్ తుమ్మ మేనయ్య మెట్టు స్వామి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## సన్న బియ్యం లబ్ధిదారులకు బిజెపి నాయకుల అవగాహన




జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 09 :

దాతర్ పల్లి బూత్ (224) రేషన్ షాప్ లో బుధవారం నరేంద్ర మోడీ ఫోటో పెట్టి మరియు బిజెపి ప్రజలకు ఎన్ని రకాల పథకాలు ప్రవేశ పెట్టి పేద కుటుంబాలకు అండగా ఉంటారని తెలియజేశారు.. అదే విధంగా ప్రజలకు నరేంద్ర మోడీ ఒక వ్యక్తికి సన్న బియ్యం 5 కిలోలు ఫ్రీగా ఇస్తున్నారని గ్రామ ప్రజలకు తెలియజేసారు... ఈ కార్యక్రమంలో దాతరపల్లి బూత్ అధ్యక్షుడు బాసురాజు కుమార్, మండల నాయకుడు బారు అరవింద్, జూపల్లి సాయి కిరణ్ కుమార్, బారు నందు పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతా

- మార్కుక్ తాజా మాజీ ఎంపీపీ పాందుగౌడ్, మ్యాకల కనకయ్య ముదిరాజ్



జయభేరి, మార్కుక్, ఏప్రిల్ 09 :

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన పిట్ల సాయిలు వయస్సు 40స" మంగళవారం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ ఎంపీపీ పాండు గౌడ్ మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ ఉప్పరి యాదగిరి జుట్టు సుధాకర్ బోయిని కరుణాకర్ చిన్నబోయిని లక్ష్మన్ చెక్కల నర్సింలు కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన పౌన్నాల గ్రామ నాయకులు

- గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి
- ఎంపీ సానుకూలంగా స్పందించారన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్




జయభేరి, ఏప్రిల్ 9:

తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పౌన్నాల గ్రామానికి చెందిన పలువురు నేతలు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ పౌన్నాల గ్రామంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, సత్వరమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వీధి దీపాలు కూడా సరిగా లేవని, ఇక ప్రభుత్వ పాఠశాలలో కూడా పలు సమస్యలు నెలకొన్నాయని ఎంపీకి విన్నవించారు. త్వరితగతిన ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. దీనిపై ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాయికాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కైరా యాదగిరి, యువ మోర్చా అధ్యక్షులు శరత్ కుమార్, పౌన్నాల్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కావలి రాహుల్ ముదిరాజ్, 144 బూత్ అధ్యక్షుడు కావలి బాలేష్, 145 బూత్ అధ్యక్షుడు దేవుని రాము, సీనియర్ నాయకులు మురళి గౌడ్, మహేందర్, కిరణ్ గౌడ్, జాప సాయి, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూజ, గిఫ్ట్ స్టోర్ ను ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్

- వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచన



జయభేరి, ఏప్రిల్ 9:

అలియాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి పూజ సామాగ్రి మరియు గిఫ్ట్ స్టోర్ ను మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులు ఎంపీని ఘనంగా సన్మానించారు. కాగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు పి విక్రమ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ వైస్ ఎంపీపీ, బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగరి హృదయ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం శ్రీనివాస్, చేనేత జిల్లా సేల్ కో కన్వీనర్ నారా నిరంజన్ బాబు బిజెపి నాయకులు తుమ్మ వివేకానంద ,గౌరారం రమేష్, ఇప్ప బ్రహ్మానందరెడ్డి, గట్టు హరిశంకర్, మల్యాల మహేష్, శరత్ కుమార్, వల్లపు రాంబాబు పెద్దబాల శ్రీకాంత్, బిజెపి బూత్ అధ్యక్షులు చిట్కుల సత్యనారాయణ, మెడబోయిన యాదగిరి, మంచినీళ్ల రాకేష్, వేముల శ్రీకాంత్ రెడ్డి, ఎనమైన సంతోష్ కుమార్, సూర్య శేఖర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హయత్ నగర్ లో నిన్న భార్య ఆత్మహత్య..

### రక్తపు మడుగులో భర్త మృతదేహం

జయభేరి, హయత్ నగర్, ఏప్రిల్ 9:

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రిలయన్స్ డిజిటల్ షోరూమ్ వద్ద రక్తం మడుగులో మృతదేహం పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

హయత్ నగర్ లోని ముదిరాజ్ కాలనీకి చెందిన నగేష్ గా పోలీసులు గుర్తించారు. నగేష్ ను హత్య చేసి మృదేహాన్ని పడేశారా? లేదా అక్కడే హత్య చేశారా లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి తలకు, చేతులకు, కాళ్లకు కత్తి గాయాలు ఉన్నాయని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.

పోలీసులు క్లూస్ టీమ్ తో దర్యాప్తు చేస్తున్నారు. నగేష్ భార్య శిరీష మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకోవడంతో భర్త నగేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న నగేష్ ను రాత్రి జామీను మీద బంధువులు బయటికి తీసుకొచ్చారు.

శిరీష ఆత్మహత్యతో భర్త నగేష్ పై మృతురాలు బంధువులు దాడి చేయడంతో చనిపోయాడా? లేక భార్య ఆత్మహత్యతో నగేష్ ఆత్మహత్యా చేసుకున్నాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శరీరంపై గాయాలు ఉండడంతో హత్య చేసి ఉంటారని అనే అనుమానాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.



## గంజాయి మూలాలు పై ఉక్కుపాదం

- శ్రీకాకుళం జిల్లాలో పలు కేసులలో 4 కోట్ల ప్రాపర్టీ రికవరీ
- ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్న పోలీసు వ్యవస్థ
- రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత

జయభేరి, విశాఖపట్నం :

విశాఖపట్నం రేంజ్ పరిధిలో బుధవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీకాకుళం,విజయనగరం,పార్వతీపురం మన్యం జిల్లాల పోలీసు అధికారులు తో రివ్యూ నిర్వహించిన అనంతరం రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలపై పట్టు సాధిస్తున్నామని,కేసులు ఇన్వెస్టిగేషన్ లో సాంకేతికత వినియోగిస్తున్నాం అని చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులన్నీ వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత పేర్కొన్నారు. గడిచిన తొమ్మిది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటనుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తి స్థాయిలో అదుపులో ఉన్నాయని అన్నారు.రాష్ట్ర పోలీస్ శాఖకు అవసరమగు మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పూర్తి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో అవసరమగు ఫింగర్ ప్రింట్ పరికరాలు, సిసి,డ్రోన్ కెమెరాలు ఇవ్వడం జరుగుతుందని, త్వధార కేసులు దర్యాప్తు సులభతరం అవుతుందని తెలిపారు.నేరం జరిగిన 24 గంటల్లోపు నిందితులను పట్టుకుని అరెస్ట్ చేస్తున్నామని అన్నారు. రేంజ్ పరిధిలో మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గుముఖం పట్టాయని, శిక్షలు శాతం కూడా పెరిగాయి అన్నారు. పోక్సో కేసులలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, విజయనగరం జిల్లాలో నమోదైన 20 కేసుల్లో నిందితులు బెయిల్ పై బయటకు రాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రాపర్టీ నేరాలు పెరిగినప్పటికీ అందుకు అనుగుణంగా నేరాలు ఛేదించడం కూడా పూర్తిస్థాయిలో జరిగిందని శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికి నాలుగు కోట్ల మేరకు కేసుల ప్రాపర్టీని ఛేదించి సదురు కేసులలో నిందితులగా ఉన్న వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలీస్ యంత్రాంగం పటిష్టంగా పనిచేయడం ద్వారా ప్రజల్లో నమ్మకం కలిగి పోలీస్ ప్రతిష్ట పెరిగిందన్నారు.పాడేరు , మన్యం వంటి చోట్ల గంజాయి సాగుని నివారించామని, గంజాయి క్రయ ,విక్రయాలు అక్రమ రవాణా చేసిన వారితో పాటు వ్యవసాయం చేసిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని రేంజ్ పరిధిలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఈగల్ టీం లను ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులలో మూలాలు కనుక్కొని,ఆస్తులు జప్తు చేస్తున్నామని, విశాఖపట్నం రేంజ్ పరిధిలో మూడు కేసులలో ఆస్తులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గంజాయి సాగు చేసిన, స్మగ్లింగ్ చేసిన, కొనుగోలు చేసిన వారిపై పీడీ యాక్ట్ పెడుతున్నాం అని అన్నారు.పాక్సో కేసులలో బెయిల్ లేకుండా , శిక్ష పడేలా చూస్తున్నాం.డ్రోన్, సీసీ కెమెరాలు ఉపయోగిస్తూ నేరస్తులను పట్టుకుంటున్నాం. సంకల్పం కార్యక్రమంలో మహిళలు బాలికలు భద్రతతో పాటు, గంజాయి నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. పాత నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై, యాక్టివ్ రౌడీ షీటర్ ల పై నిఘా ఉంచామన్నారు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల,వసతి గృహాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, శక్తిబృందాలు ద్వారా ఆపదలో ఉన్న వ్యక్తుల ఫిర్యాదు మేరకు వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి నైపుణ్యం గల ఔట్సోర్సింగ్ యువతను నియమించి పెండింగ్లో ఉన్న సైబర్ కేసులన్నీ పరిష్కరించి బ్యాంకు అధికారుల సహకారంతో బాధితులు నగదును తిరిగి రిఫండ్ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, తప్పు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని,నేరం జరిగిన వెంటనే స్పందించడంతో పాటు, 24 నుంచి 48 గంటల్లో కేసులు ఛేదించి నిందితులను అరెస్ట్ చేస్తున్నామని తెలిపారు.మీడియా సహకారం, ప్రజల స్పందన వల్లే ఇది సాధ్యమవుతోందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని మతాలకు, అన్ని కులాలకు సమానంగా వ్యవహరిస్తోంది. ఎవరి మాటలకైనా భయపడి చట్టానికి విరుద్ధంగా వ్యవహరించకండి.చట్టం ముందు అందరూ సమానమే అని మంత్రి హెచ్చరించారు.




# టాప్ గేర్‌లో గుజరాత్
## టైటాన్స్ వరుస విజయాల జోరు

**రాజస్థాన్‌పై భారీ విజయం**
**రాణించిన సుదర్శన్, ప్రసిద్ధ్ కృష్ణ**

గుజరాత్ టైటాన్స్ టాప్ గేర్‌లో దూసుకెళుతున్నది. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ వరుస విజయాలు సొంతం చేసుకుంటున్నది. సొంత ఇలాఖాలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఘన విజయం సాధించింది. సాయి సుదర్శన్ సమయోచిత అర్ధసెంచరీతో భారీ స్కోరు అందుకున్న టైటాన్స్...రాజస్థాన్‌ను కట్టడి చేయడంలో సఫలమైంది. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిషోర్ రాణించడంతో రాయల్స్ ఓటమివైపు నిలిచింది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 58 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 82, 8ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు బట్లర్ (36), షారుఖ్‌ఖాన్(36) రాణించడంతో టైటాన్స్ 20 ఓవర్లలో 217/6 స్కోరు చేసింది. తుషార్ (2/53), తీక్షణ (2/54) రెండేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ 159 స్కోరుకు పరిమితమైంది. హెట్‌మైర్(32 బంతుల్లో 52, 4ఫోర్లు, 3సిక్స్‌లు), శాంసన్(41) రాణించినా లాభం లేకపోయింది. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), సాయి కిషోర్(2/20).. రాయల్స్‌ను దెబ్బతీశారు.

ఐపీఎల్‌లో తన అరంగేట్రం (2022) నుంచి నిలకడగా ఆడుతూ గుజరాత్ జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్న సుదర్శన్.. మరోసారి నిలకడను చాటుకున్నాడు. అహ్మదాబాద్‌లో మ్యాచ్ అంటేనే చెలరేగే (ఇక్కడ ఆడిన 15 ఇన్నింగ్స్‌లలో అతడు 58.71 సగటుతో 822 పరుగులు చేశాడు) అతడు.. రాజస్థాన్‌తో పోరులోనూ చెలరేగాడు. జోఫ్రా ఆర్చర్ కొత్త బంతితో నిప్పులు చెరగడంతో మూడో ఓవర్లోనే టైటాన్స్.. గిల్ (2) వికెట్‌ను కోల్పోయినా బట్లర్ (25 బంతుల్లో 36, 5 ఫోర్లు), షారుఖ్ ఖాన్ (20 బంతుల్లో 36, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) అండతో అతడు గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపాడు. తుషార్ 5వ ఓవర్లో ఫైన్ లెగ్ మీదుగా భారీ సిక్సర్ బాదిన సుదర్శన్.. అదే ఓవర్లో మరో రెండు బౌండరీలు రాబట్టాడు. బట్లర్ కూడా ఫజల్‌హక్, తీక్షణ ఓవర్లలో రెండేసి ఫోర్లు కొట్టాడు. తీక్షణ పదో ఓవర్లో సింగిల్‌తో 32 బంతులో సాయి అర్ధశతకం పూర్తయింది. ఈ సీజన్‌లో అతడికి ఇది మూడో హాఫ్ సెంచరీ కావడం విశేషం.


కానీ ఇదే ఓవర్లో ఆఖరి బంతికి బట్లర్.. వికెట్ల ముందు దొరికిపోవడంతో 80 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. నాలుగో స్థానానికి ప్రమోట్ అయిన షారుఖ్ సైతం ఉన్నంతసేపు ధాటిగా ఆడాడు. తీక్షణ ఓవర్లో అతడు.. 6, 4, 4తో అలరించాడు. కానీ అతడే వేసిన 16వ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నా సుదర్శన్ వేగంగా ఆడటంతో టైటాన్స్ స్కోరు పరుగులు పెట్టింది. కానీ తుషార్ 19వ ఓవర్లో.. శాంసన్‌కు క్యాచ్ ఇవ్వడంతో సుదర్శన్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆఖర్లో తెవాటియా (12 బంతుల్లో 24 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులతో రాజస్థాన్ ఎదుట టైటాన్స్ భారీ లక్ష్యాన్ని నిలిపింది.

ఛేదనను రాజస్థాన్ కూడా దూకుడుగానే ఆరంభించినా కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి చతికిలపడింది. రెండు పరుగుల వ్యవధిలోనే జైస్వాల్ (6), రాణా (1) వికెట్లను కోల్పోయినా సారథి శాంసన్, పరాగ్ (14 బంతుల్లో 26, 1 ఫోర్, 3 సిక్సర్లు) ధాటిగా ఆడారు. పవర్ ప్లేలో ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడటంతో 6 ఓవర్లకు ఆ జట్టు 57/2గా నిలిచింది. కానీ బౌలింగ్ మార్పుగా వచ్చిన కెజ్రోలియా.. ఏడో ఓవర్లో పరాగ్‌ను ఔట్ చేశాడు. మరుసటి ఓవర్లోనే రషీద్ ఖాన్.. జురెల్ (5)నూ పెవిలియన్‌కు పంపి రాయల్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన హెట్‌మైర్ దూకుడు ప్రదర్శించాడు. శాంసన్ జతగా బౌండరీలతో చెలరేగాడు. ఇద్దరు మంచి టచ్‌లోకి వచ్చారనుకున్న తరుణంలో శాంసన్ ఔట్ కావడం రాజస్థాన్ అవకాశాలను దెబ్బతీసింది. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన శుభమ్ దూబె (1)ను రషీద్‌ఖాన్ పెవిలియన్ పంపగా, ఆఖరి వరుస బ్యాటర్లతో కలిసి హెట్‌మైర్ జట్టును గెలిపించే ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది.

**సంక్షిప్త స్కోర్లు:**
గుజరాత్: 20 ఓవర్లలో 217/6 (సుదర్శన్ 82, షారుఖ్ 36, తుషార్ 2/53, తీక్షణ 2/54);
రాజస్థాన్: 19.2 ఓవర్లలో 159 ఆలౌట్ (హెట్‌మైర్ 52, శాంసన్ 41, ప్రసిద్ధ్ కృష్ణ 3/24, సాయికిషోర్ 2/20)

# విటమిన్ బి12 లోపం లక్షణాలు
## జాగ్రత్త.. మీలో కూడా ఆ లోపం ఉండవచ్చు..!

**శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. ఇది రక్తకణాల ఉత్పత్తికి, నరాల పనితీరుకు, మెదడు ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకం. కానీ ఈ విటమిన్ శరీరంలో తక్కువగా ఉంటే అనేక రకాల ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంటుంది. చాలా మందికి ఈ లోపం ఉన్నా గుర్తించలేక పోతుంటారు. అయితే కొన్ని లక్షణాల ద్వారా దీనిని గుర్తించవచ్చు.**



బి12 తక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని నర వ్యవస్థ బలహీనమవుతుంది. దీంతో చేతులు, కాళ్లు బలహీనంగా అనిపించటం, తిమ్మిర్లు రావడం, సూదితో పొడిచినట్టుగా గుచ్చే భావన కలగడం వంటి ఇబ్బందులు కనిపించవచ్చు. ఇది ముఖ్యంగా నరాలకు అవసరమైన పోషకాహారం లేకపోవడం వల్ల జరుగుతుంది.

విటమిన్ బి12 లోపం మెదడుపై ప్రభావం చూపుతుంది. చిన్న విషయాలు కూడా గుర్తు లేకపోవడం, ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి. దీర్ఘకాలంగా ఈ లోపం ఉంటే అల్జీమర్స్, డిమెన్షియా వంటి బలహీనతలకు కూడా దారి తీస్తుంది.

విటమిన్ బి12 తక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. దీని ప్రభావం గుండెపై పడుతుంది. గుండె వేగం ఒక్కసారిగా పెరగడం లేదా తగ్గిపోవడం, ఛాతీలో అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు తలెత్తుతాయి.

బి12 లోపంతో ముఖం రంగు మసకబారినట్లుగా మారుతుంది. ఒక్కోసారి పచ్చటి రంగులోనూ కనిపించొచ్చు. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ తగ్గడం వల్ల రక్తహీనత ఏర్పడి చర్మం సహజ రంగు కోల్పోవడం వల్ల జరుగుతుంది.

ఇది బి12 లోపానికి చాలా సాధారణ లక్షణం. శరీరానికి శక్తి లేకుండా ఉండటం, పని చేయడానికి ఉత్సాహం లేకపోవడం, చిన్న పని చేసినా అలసట వస్తుండటం అనుభవించవచ్చు.

విటమిన్ బి12 మెదడు ఫంక్షన్ కు అవసరం. ఇది సరిపడా లేకపోతే మూడ్ స్వింగ్స్, డిప్రెషన్, ఆందోళన, చిరాకు వంటి సమస్యలు రావొచ్చు. మనసు నిలకడగా లేకపోతే దాని ప్రభావం జీవన విధానంపై కూడా పడుతుంది.

బి12 తక్కువగా ఉన్నవారికి నోటిలో చిన్న చిన్న పుండ్లు, దద్దుర్లు ఏర్పడతాయి. ఈ సమస్య తినడానికి, మాట్లాడడానికి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. నడవడానికి ఇబ్బంది పడటం, శరీర బ్యాలెన్స్ కోల్పోవడం వంటి లక్షణాలు బి12 లోపంతో సంభవిస్తాయి. ఇది ముఖ్యంగా వృద్ధులలో ఎక్కువగా కనిపించే సమస్య.

శాకాహారులు, వృద్ధులు విటమిన్ బి12 లోపానికి ఎక్కువగా గురవుతారు. ఎందుకంటే ఇది ముఖ్యంగా మాంసాహారంలో ఎక్కువగా లభిస్తుంది. శాకాహారులు అయితే బి12 ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం లేదా అవసరమైన సప్లిమెంట్లు డాక్టర్ సూచనతో తీసుకోవాలి. బి12 లోపాన్ని గుర్తించి త్వరగా చర్య తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మంచి పోషకాహారాన్ని తీసుకోవడం, రక్త పరీక్షల ద్వారా స్థాయిలను తెలుసుకోవడం, అవసరమైన మెడికేషన్ తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

(*NOTE*: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)



# నిద్రమాత్రలకు బదులుగా ఆ పండ్లు..?

**అరటి పండ్లు ఎన్నో రకాల పోషక విలువలు కలిగి ఉంటాయని మనందరికీ తెలిసిందే. అయితే, వీటిలో మనకెవ్వరికీ తెలియని ఓ సీక్రెట్ కూడా ఉందట. నెట్టింట దీనిపై జోరుగా ప్రచారం జరుగుతోంది. అదేంటంటే .. అరటిపండ్లను నిద్రలేమికి విరుగుడుగా కూడా వాడొచ్చంటున్నారు. అలా చేస్తే ఏ మాత్రలూ అవసరం లేదట. మరి దీనిపై వైద్య నిపుణుల ఏం చెప్తున్నారో తెలుసుకుందాం..**


ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక కొత్త ట్రెండ్ వైరల్ అవుతోంది. రాత్రి పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర బాగా పడుతుందని అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు ఉండడమే దీనికి కారణమని చెబుతున్నారు. ఈ పోషకాలు శరీరాన్ని రిలాక్స్ చేసి, నిద్రను మెరుగుపరుస్తాయని అంటున్నారు. కానీ, ఇది నిజంగా పని చేస్తుందా? నేషన మెడిసిన్ నుంచి వచ్చిన ఒక అధ్యయనం దీనిపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది.

**అరటిపండు ఎలా సహాయపడుతుంది?**
అరటిపండులోని ట్రిప్టోఫాన్ అనే పదార్థం శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్‌గా మారి నిద్రకు సహాయపడుతుందని చెబుతారు. అలాగే, పొటాషియం, మెగ్నీషియం కండరాలను సడలించి, ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది రాత్రి అరటిపండు తింటే నిద్ర లోతుగా, హాయిగా వస్తుందని నమ్ముతారు.

**అధ్యయనం ఏం చెప్పింది?**
నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, అరటిపండు తినడం వల్ల కొంత మేరకు ప్రయోజనం ఉంటుందని, కానీ అది అందరికీ ఒకేలా పని చేయదని తేలింది. ఆహారపు అలవాట్లు, నిద్ర వాతావరణం, వ్యక్తిగత జీవనశైలి వంటివి నిద్ర నాణ్యతను ఎక్కువగా ప్రభావితం చేస్తాయట. కొందరికి అరటిపండు తినడం వల్ల స్వల్పంగా ఉపయోగం ఉండొచ్చు, కానీ ఇది నిద్రమాత్రల్లా అద్భుతంగా పని చేస్తుందని చెప్పలేమని నిపుణులు అంటున్నారు. కొందరికి ఇది మానసికంగా సంతృప్తినిచ్చే "ప్లసీబో ఎఫెక్ట్" కావచ్చని కూడా వారు సూచిస్తున్నారు.

**అరటిపండు తినాలా? వద్దా?**
అరటిపండు ఆరోగ్యకరమైన ఆహారం అనడంలో సందేహం లేదు. రాత్రి తినడం వల్ల ఎటువంటి హాని లేనప్పటికీ, దీన్ని నిద్ర సమస్యలకు పరిష్కారంగా పూర్తిగా ఆధారపడకూడదు. మీరు ఇప్పటికే మంచి నిద్ర అలవాట్లు పాటిస్తుంటే, అరటిపండు ఒక చిన్న అదనపు ప్రయోజనం ఇవ్వొచ్చు. కానీ రాత్రంతా ఫోన్ చూసి, ఒత్తిడితో ఉండి, కేవలం అరటిపండు తింటే నిద్ర పడుతుందనుకుంటే అది అంత సులభం కాదు.

**మంచి నిద్రకు ఇది ముఖ్యం..**
అరటిపండు రాత్రి తినడం ఒక ఆసక్తికరమైన ఆలోచన, కానీ అది అందరికీ సరిపడే సమాధానం కాదు. మంచి నిద్ర కోసం సమతుల ఆహారం, క్రమం తప్పని షెడ్యూల్, ఒత్తిడి లేని మనసు చాలా ముఖ్యం. మీరు ఈ ట్రెండ్‌ను ప్రయత్నించాలనుకుంటే, ఒకసారి ట్రై చేసి చూడండి. దీని వల్ల ప్రయోజనాలే తప్ప సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవని నిపుణులు సూచిస్తున్నారు.





# బన్నీతో జోడీగా?

అగ్ర కథానాయిక సమంత నటనతో పాటు సినీనిర్మాణంపై దృష్టి పెడుతూ బిజీగా ఉంది. మరోవైపు సోషల్‌మీడియాలో కూడా యాక్టివ్‌గా మారింది. ఇటీవలే ఈ అమ్మడు 'ఎక్స్'లోకి రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణంలో రూపొందిస్తున్న 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నది. రెండేళ్లక్రితం వచ్చిన 'ఖుషీ' తర్వాత పెద్ద చిత్రాలు చేయలేదు సమంత. ఈ ఏడాది మాత్రం భారీ ప్రాజెక్ట్స్‌లో భాగమయ్యేందుకు సిద్ధమవుతున్నదని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఇటీవల ప్రకటించిన అల్లు అర్జున్‌అట్లీ పాన్ ఇండియా చిత్రంలో సమంత కథానాయికగా నటించే అవకాశముందని చెన్నై ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లకు చోటుంటుందట. మరో నాయికను బాలీవుడ్ నుంచి తీసుకుంటారని తెలుస్తున్నది. 'సన్నాఫ్ సత్యమూర్తి' సినిమాలో బన్నీతో జోడీగా నటించింది సమంత. ఆ తర్వాత 'పుష్ప'లో ప్రత్యేకగీతంలో ఆయనతో నర్తించింది. ఒకవేళ అట్లీబన్నీ ప్రాజెక్ట్‌లో సమంత నాయికగా ఖరారైతే ఇది వాళ్లిద్దరికి హ్యాట్రిక్ కాంబినేషన్ కానుంది. అయితే ఈ వార్తల్లో వాస్తవమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు.

# అబ్కీ బార్ అర్జున్ సర్కార్



హీరో నాని ప్రస్తుతం యాక్షన్ మోడ్‌లో ఉన్నారు. ఈ మధ్యే 'ప్యారడైజ్' సినిమా గ్లింప్స్‌లో బలవంతులను ధిక్కరించే సామాన్యుడిగా పవర్‌ఫుల్ యాక్షన్‌ను పండించారు. మరోవైపు 'హిట్ 3'లో రూత్‌లెస్ పోలీసాఫీసర్ అర్జున్ సర్కార్‌గా నేరస్థులపై యుద్ధానికి సిద్ధమవుతున్నారు. సక్సెస్‌ఫుల్ 'హిట్' ఫ్రాంచైజీలో మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకుడు. మే 1న విడుదలకానుంది. బుధవారం ఈ సినిమాలోని 'అబ్కీ బార్ అర్జున్ సర్కార్..' అంటూ సాగే రెండో పాటను విడుదల చేశారు. అర్జున్ సర్కార్ రాజీపడని వ్యక్తిత్వాన్ని, దూకుడు స్వభావాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. శత్రువులపై ప్రతీకారం తప్పదనే హెచ్చరికలతో ఈ పాట పవర్‌ఫుల్‌గా సాగింది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించిన ఈ పాటను కృష్ణకాంత్ రచించారు. ట్రైలర్‌ను ఈ నెల 14న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, రచనదర్శకత్వం: డా॥ శైలేష్ కొలను.

# నాగ చైతన్యకు జోడీగా క్రేజీ హీరోయిన్..

అక్కినేని అందగాడు నాగ చైతన్య ఒకొక్క సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ విజయాలను అందుకుంటున్నారు. రీసెంట్ గా నాగ చైతన్య తండేల్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. అంతకు ముందు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన లవ్ స్టోరీ సినిమాతో విజయాన్ని అందుకున్నాడు. ఆ సినిమా తర్వాత వరుసగా డిజాస్టర్స్ అందుకున్నాడు. ఇక చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన తండేల్ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ సినిమాలో తండేల్ రాజుగా అద్భుతంగా నటించి మెప్పించాడు. ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఇప్పుడు నాగ చైతన్య నెక్స్ట్ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. నాగ చైతన్య తన నెక్స్ట్ సినిమా కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాకు నాగ చైతన్య 24 అని వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాలో తాజాగా హీరోయిన్ ను ఫిక్స్ చేశారని తెలుస్తుంది. నాగచైతన్య 24లో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. ఇక మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. రీసెంట్ గా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాంలాంటి భారీ హిట్స్ అందుకుంది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు ఈ చిన్నది నాగ చైతన్య సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది తెలుస్తుంది. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ 14న మొదలు కానుంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు..



# రూ.300 కోట్ల బడ్జెట్.. రిలీజ్ అయ్యాక భారీ డిజాస్టర్..

సినీ ఇండస్ట్రీలో కొన్ని సినిమాలు విడుదలకు ముందే భారీ హైప్ క్రియేట్ చేస్తాయి. కానీ రిలీజ్ అయ్యాక బాక్సాఫీస్ వద్ద మాత్రం డిజాస్టర్స్ అవుతుంటాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో అలా హైప్ మధ్య విడుదలై ఫ్లాప్ అయిన సినిమాలు బోలేడు ఉన్నాయి. ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేసిన చిత్రాలు ప్రేక్షకులను నిరాశకు గురిచేశాయి. అలాంటి జాబితాలో ఈ సినిమా ఒకటి. ఈ సినిమా విడుదలకు ముందు భారీ హైప్ క్రియేట్ చేసింది. అంతే కాదు ఈ సినిమాలో నటించిన వారు చాలా పెద్ద పెద్ద హీరోలు, హీరోయిన్స్ . విడుదలకు ముందు తెగ ఊదరగొట్టారు. కానీ రిలీజ్ తర్వాత దారుణంగా బోల్తా పడింది. దాదాపు రూ. 320 కోట్లతో నిర్మించిన ఈ సినిమా దారుణంగా నిరాశపరిచింది. స్టార్ హీరోలు నటించినా కూడా ఆ సినిమాను కాపాడలేక పోయారు. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..?

ఆ సినిమా ఎదో కాదు భారీ అంచనాల మధ్య విడుదలైన సినిమా "థగ్స్ ఆఫ్ హిందూస్థాన్". ఈ సినిమా 2018లో విడుదలైంది. విజయ్ కృష్ణ ఆచార్య దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, ఆమిర్ ఖాన్, కత్రినా కైఫ్, ఫాతిమా సనా షేక్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ హయాంలో, 1795 నుండి 1806 మధ్య కాలంలో జరిగే ఒక కాల్పనిక కథ ఆధారంగా రూపొందించబడింది. ఈ చిత్రం భారీ అంచనాలతో విడుదలైనప్పటికీ, విమర్శకుల నుండి ప్రేక్షకుల నుండి మిశ్రమ స్పందనలు పొందింది. దృశ్యాత్మకంగా గొప్పగా ఉన్నప్పటికీ, కథనం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో లోపాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఆమిర్ ఖాన్ మరియు అమితాబ్ బచ్చన్ నటన ప్రశంసలు పొందినప్పటికీ, సినిమా మొత్తంగా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక ఈ సినిమా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. దాదాపు ఏడేళ్లుగా ఈ సినిమా ట్రెండింగ్ లో కొనసాగుతుంది ఈ సినిమా. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ లో అందుబాటులో ఉంది.





# ఓ వైపు సినిమాలు, మరోవైపు ప్రకటనలు.. ఇంకోవైపు ఫ్యామిలీ టూర్స్..

టాలీవుడ్ ఇండస్ట్రీలో మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకుండా తన పనేదో తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఫ్లాపులు వచ్చినప్పుడు కుంగిపోకుండా, హిట్స్ వచ్చినప్పుడు పొంగిపోకుండా చాలా రిజర్వ్డ్‌గా ఉంటారు మహేష్. అయితే మహేష్ బాబు ప్లానింగ్ అందరికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అసలు రాజమౌళితో సినిమా అంటే ఏ హీరోకి అయిన సరదాగా టూర్స్ వెళ్లే ఛాన్స్ రాదు. కాని మహేష్ బాబు మాత్రం రీసెంట్‌గా ఫ్యామిలీతో షికారుకి వెళ్లాడు.

ఏమాత్రం తీరిక ఉన్నా కూడా ఫ్యామిలీతో విదేశాలకు వెళ్లడం మహేష్ కి హ్యాబిట్ గా మారింది. రాజమౌళితో చేస్తున్న సినిమాకి కాస్త గ్యాప్ దొరకడంతో ప్రస్తుతం యూరోపియన్ దేశాలైన ఇటలీ, టస్కనీలో వెకేషన్ కి వెళ్లాడు. మహేష్ తో పాటు నమ్రత, సితార ఘట్టమనేని కూడా ఈ టూర్ లో ఉన్నారు. ఈ ట్రిప్ కి బయలుదేరే ముందు మహేష్ బాబు విమానాశ్రయంలో తన పాస్‌పోర్ట్‌ను కూడా చూపించాడు. ఇప్పుడు ఆన్ సైట్ నుంచి అద్భుతమైన ఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇస్తున్నాడు. మహేష్ బాబు ఫ్యామిలీ రోమ్ విజిట్ తర్వాత టస్కనీకి వెళ్లింది. అక్కడి నుంచి లైవ్ ఫోటోలు షేర్ చేస్తున్నారు.

ఈ వెకేషన్ కి వెళ్లే ముందు రాజమౌళి తో ఎస్.ఎస్.ఎం.బి 29 కి సంబంధించి రెండు ప్రధాన షెడ్యూళ్లను పూర్తి చేసాడు మహేష్. ఏప్రిల్ చివరి నుంచి మూడో షెడ్యూల్ ని ప్రారంభిస్తాడని సమాచారం. ఓ వైపు వృత్తిగతంగా ఎంత బిజీగా ఉన్నా కూడా, కుటుంబ జీవితాన్ని బ్యాలెన్స్ చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. రాజమౌళితో సినిమా చేశాము అంటే బందీ అయినట్టే. గతంలో ప్రభాస్, రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి వారు ఇంత సరదాగా బయట తిరిగింది లేదు. కాని మహేష్ బాబు మాత్రం ఓవైపు రాజమౌళితో సినిమా చేస్తూనే మధ్యలో ప్రకటనలు, ఇంకో వైపు ఫ్యామిలీతో టూర్స్ సాగిస్తున్నాడు. ఇది కేవలం మహేష్ బాబుకి మాత్రమే సాధ్యం అని ఆయన అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com